

ఆదాయ సమానత్వంలో భారత్ సత్తా... ప్రపంచంలోనే 4వ స్థానం!

అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..

WANTED రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
దిన పత్రికలో పని చేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలోని అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
JV NEWS
ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103

సంపుటి - 2 సంచిక -108 ఆదివారం 6 జులై 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజీలు -6 వెల - 5/- 01

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Districts

## చిన్నారులపై లైంగిక దాడి కేసుల్లో

# కఠిన శిక్షలు

### లైంగిక దాడులపై సదస్సులో సిఎం రేవంత్ రెడ్డి

- సామాజిక మాధ్యమాల విషయంలో జాగ్రత్తలు
- లైంగిక వేధింపుల నుంచి పూర్తిస్థాయి రక్షణకు చర్యలు
- పిల్లలు, మహిళల రక్షణకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నాం



**హైదరాబాద్,జులై 5(జర్నలిస్ట్ వార్త):**

చిన్నారులు, మహిళల భద్రతకు తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. భరోసా కేంద్రాల ద్వారా బాధితులకు అండగా ఉంటున్నట్లు చెప్పారు. 'లైంగిక దాడుల బాధిత చిన్నారుల రక్షణ, భద్రత' అంశంపై హైదరాబాద్‌లో నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. చిన్నారులపై లైంగిక హింసను అందరూ ఖండించాలన్నారు. ఇలాంటి కేసుల్లో నిందితులను కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు. సామాజిక మాధ్యమాల విషయంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సదస్సులో సుప్రీంకోర్టు జడ్జి జస్టిస్ సూర్యకాంత్, హైకోర్టు న్యాయమూర్తులు, డీజీపీ జితేందర్, పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. స్టేట్ లెవెల్ స్టేక్ హోల్డర్స్ కన్సల్టేషన్ మీట్-2025 కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. వాయిస్ ఫర్ ది వాయిస్ లెస్ అనే థీమ్ తో.. తమ బాధను చెప్పుకోలేని వారికి రక్షణ కల్పించేందుకు ప్రస్తుత పరిస్థితుల్లో ఇలాంటి రాష్ట్రస్థాయి సమావేశం ఏర్పాటు చేయడం చాలా అవసరం అన్నారు. ఎంతో కీలకమైన అంశంపై సద స్సు నిర్వహిస్తున్న తెలంగాణ పోలీసు, ఇతర నిర్వా హకులను అభినందిస్తున్నా.. ఇలాంటి

## ఎన్‌డిఎకు జాతి ప్రయోజనాలే ముఖ్యం

- ఏ దేశంతో అయినా ఒప్పందాల్లో ఇదే ప్రధానం
- కాంగ్రెస్ విమర్శలను తిప్పికొట్టిన కేంద్ర మంత్రి పీయూష్ గోయల్



**న్యూఢిల్లీ జులై 5(జర్నలిస్ట్ వార్త):** ఎన్డీఏ ప్రభుత్వానికి జాతీయ ప్రయోజనాలే మొదటి ప్రాధాన్యత అని కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్ పేర్కొన్నారు. దేశ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని సుంకాల విషయంలో ప్రధాని ఓ నిర్ణయం తీసుకుంటారని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం దేశ ప్రజల గురించి పట్టిం చుకోక పోవడం వల్ల

మిగతావి 2లో

## ట్రంప్ సుంకాలకు తలొగ్గుతారు చూడండి

- పీయూష్ గోయల్ వ్యాఖ్యలకు రాహుల్ కౌంటర్



**న్యూఢిల్లీ,జులై 5(జర్నలిస్ట్ వార్త):**

ట్రంప్ సుంకాలకు ప్రధాని మోదీ తలొగ్గు తా రని.. తన మాటలు నమ్మ కపోతే రా సి పెట్టుకోవాలని విపక్షనేత రాహుల్‌గాంధీ వ్యాఖ్యానించారు. అమెరికాతో వాణిజ్య

మిగతావి 2లో

### అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన

# రామచంద్రరావు

- గజమాలతో సత్కరించిన బిజెపి అగ్రనేతలు
- బిజెపి విధానాలు నచ్చని వారు పార్టీని వీడినా నష్టం లేదు
- మీడియా సమావేశంలో కొత్త అధ్యక్షుడి స్పష్టీకరణ



**హైదరాబాద్,జులై 5(జర్నలిస్ట్ వార్త):** భాజపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్.రామచందర్ రావు శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కాషాయ నేతలు ఆయన్ను గజమా లతో సత్కరించారు. హైదరాబాద్ నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలను రామచందర్ రావుకు కిషన్ రెడ్డి అప్పగించారు. ఈ సందర్భంగా కొత్త అధ్యక్షుడికి బీజేపీ శ్రేణులు అభినందనలు తెలిపారు. బాధ్యతల స్వీకరణ అనంతరం రామచందర్ రావు మీడియాతో మాట్లాడుతూ.. సామాన్య కార్యకర్త స్థాయి నుంచి అధ్యక్షుడి వరకు రావడం

మిగతావి 2లో

## కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం

- అద్దె బస్సులు అందించిన మహిళా సంఘాలకు చెక్కులు
- ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భట్టి



**హైదరాబాద్,జులై 5(జర్నలిస్ట్ వార్త):** అవకాశం ఉన్న ప్రతిచోట మహిళలకు ఆర్థిక భరోసా కల్పిస్తామని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. తమ ప్రభుత్వం మహిళా సంఘాలకు అండగా ఉంటుందని చెప్పారు. ప్రజాభవన్‌లో ఇందిరా మహిళా శక్తి సంబరాలు నిర్వహి ంచారు. ఆర్టీసీకి అద్దె బస్సులు అందించిన మహిళా సంఘాలకు చెక్కులు పంపిణీ చేశారు. తొలి నెల అద్దె కింద రూ. 1.49 కోట్లు- ఆయా సంఘాలకు.. మంత్రులు భట్టి విక్రమార్క, పొన్నం ప్రభాకర్, సీతక్క అందించారు. భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. మహిళలు వ్యాపార వేత్తలుగా రాణించేందుకు ప్రోత్సహిస్తున్నామన్నారు. కోటి మంది మహి ళలను కోటీశ్వరులను చేయాలనే

మిగతావి 2లో



### ఆస్పత్రి నుంచి కెసిఆర్ డిశ్చార్జ్

## మంత్రి సీతక్కకు వచ్చిన మావోల లేఖ ఫేక్





## శ్రీకృష్ణనగర్ బస్తీలో మురుగునీరు పారకం

### - మున్సిపల్ అధికారుల తీరుపై కేంద్రమంత్రి ఆగ్రహం

**హైదరాబాద్,జులై 5(జర్నలిస్ట్ వార్త):** కాలనీల్లో మురుగునీరు ప్రవహిస్తున్నా చర్యలు తీసుకోరా అంటూ.. మున్సిపల్ అధికారులపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మీ ఇంటిముందు ఇలా ఉంటే ఎలా ఉంటుందో

మిగతావి 2లో

### వ్యవసాయంపై ఎక్కడ చర్చ పెట్టినా

# సిద్ధమే...

- సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఈనెల 8న సిద్ధంగా ఉంటా
- ఎవరు రైతులకు మేలు చేశారో...చేయలేదో తేలుస్తాం
- ఈ చర్చకు కేసిఆర్ అవసరం లేదు...నేను చాలు
- మీడియా సమావేశంలో రేవంత్‌కు కెటిఆర్ సవాల్



### స్టాంప్ సవరణ చట్టం కోసం

# కసరత్తు

- అసెంబ్లీలో సవరణకు నిర్ణయం
- అధికారులతో సమీక్షలో మంత్రి పొంగులేటి



**హైదరాబాద్,జులై 5(జర్నలిస్ట్ వార్త):** రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా సాధారణ ప్రజలకు నష్టం కలిగించ కుండా వ్యాపార ఒప్పందాలపై పారదర్శకత ఉండేలా స్టాంప్ విధానాన్ని అమలు చేయాలను కుంటున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఇందుకు అనుగుణంగా తెలంగాణ సవరణ బిల్లు-2025ను తీసుకురావాలని నిర్ణయించినట్లు పొంగులేటి శ్రీనివాసరెడ్డి

మిగతావి 2లో

అనుక్షణం ప్రజల పక్షం RNI NO: TELTEL/2023/87607
జర్నలిస్ట్ వార్త
తెలుగు దిన పత్రిక



## ట్రంప్ సుంకాలకు తలొగ్గుతారు చూడండి

(మొదటి పేజీ తరువాయి)

ఒప్పందంపై కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ గుండెలు బాదుకోవడం తప్ప చేసేదేమీ ఉండదని రాహుల్ పేర్కొన్నారు. మూడు నెలల క్రితం భారత్‌పై 26 శాతం సుంకాలు విధిస్తున్నట్లు- అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే. 90 రోజుల విరామం తర్వాత అది అమల్లోకి రాకుండా ఉండేందుకు వాణిజ్య ఒప్పందం చేసుకోవడానికి భారత్ ప్రయత్నిస్తోంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ అగ్రనేత కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికా పరస్పర సుంకాల సస్పెన్షన్ జులై 9న ముగియనున్నందున, ఆ గడువుకు ముందే చర్చలు పూర్తి చేయాలని ఇరుదేశాలు భావిస్తున్నాయి. ఈ నేపథ్యంలో శుక్రవారం కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్ మాట్లాడుతూ.. అంతర్జాతీయ వాణిజ్య ఒప్పందాల విషయంలో భారత్ పటిష్ఠ విధానాలను కలిగిఉందని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ విమర్శలు గుప్పించింది. సమయం దాటిపోతున్నా ప్రధాని మోదీ సుంకాల తగ్గింపునకు అగ్రరాజ్యంతో ఎటువంటి చర్చలు జరపట్లేదని ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆగ్రహం వ్యక్తం చేశారు. మోదీ ఇలాగే నిశ్శబ్దంగా ఉండి చివరికి ట్రంప్ విధించిన సుంకాలకు తలొగ్గడం తప్ప వేరే దారి ఉండదని వ్యాఖ్యానించారు.

## ఆస్పత్రి నుంచి కెసిఆర్ డిశ్చార్జ్



**హైదరాబాద్,జులై 5(జర్నలిస్ట్ వార్త):**మాజీ ముఖ్యమంత్రి, భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ సోమాజిగూడ యశోద ఆసుపత్రి నుంచి డిశ్చార్జి అయ్యారు. సాధారణ ఆరోగ్య పరీక్షల్లో భాగంగా ఆయన గురువారం ఆసుపత్రిలో చేరారు. బ్లడ్ షుగర్, సోడియం స్థాయులు మానిటర్ చేయడానికి ఆసుపత్రిలో చేరాల్సిందిగా వైద్యులు సూచించారు. దీంతో ఆయన రెండు రోజులు అక్కడే ఉండి చికిత్స పొందారు. ప్రస్తుతం కేసీఆర్ ఆరోగ్య పరిస్థితి మెరుగుపడటంతో శనివారం ఉదయం ఆసుపత్రి నుంచి డిశ్చార్జి అయి నందినగర్‌లోని నివాసానికి వెళ్లారు.

## మంత్రి సీతక్కకు వచ్చిన మావోల లేఖ ఫేక్



**హైదరాబాద్,జులై 5(జర్నలిస్ట్ వార్త):**ంత్రి సీతక్కకు వార్నింగ్ ఇస్తూ వారం క్రితం మావోయిస్టులు విడుదల చేసిన లేఖ ఫేక్ అని తేలింది. ఇలాంటి లేఖ ఏదీ తాము రాయలేదని ఇప్పుడు మావో అధికార ప్రతినిధి పేరుతో ఓ లేఖ విడుదలయ్యింది. ఆ లేఖ మేం రాయలేదంటూ మరో లేఖ విడుదల చేయడంతో ఫేక లేఖ ఎవరిదన్నది ఇప్పుడు బయటపడాల్సి ఉంది. మంత్రిను హెచ్చరిస్తూ మావోయిస్టులు రిలీజ్ చేసిన లేఖపై మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి జగన్ క్లారిటీ- ఇచ్చారు. ఈ మేరకు ఒక అధికారిక పత్రికా ప్రకటన విడుదల చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) తెలంగాణ రాష్ట్ర కమిటీ- పేరుతో 26.06.2025న మంత్రి సీతక్కపై వచ్చిన తాము రాయలేదని.. మా పార్టీకీ, ఆ లేఖకు ఎలాంటి సంబంధం లేదని తాజా లేఖలో స్పష్టం చేశారు. మావోయిస్టు రాష్ట్ర కార్య దర్శి బడే చొక్కారావ్ అలియాస్ లొంగుబాటులో వాస్తవం లేదని తెలిపారు.

## కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

లక్ష్యంతో ముందుకెళ్తున్నట్లు చెప్పారు. ఐదేళ్లలో వారికి రూ.లక్ష కోట్ల రుణాలు ఇవ్వాలనేది లక్ష్యమన్నారు. ఈ నెల 8న అన్ని మండలాల్లో ప్రభుత్వ కార్యక్రమాలపై చర్చించాలి. మహిళలకు ప్రభుత్వం కల్పిస్తున్న లబ్ధి గురించి చర్చించాలి. గ్రామాలు, మండలాల్లో మహిళా సమాఖ్య సమావేశాలు ఏర్పాటు- చేయాలి. 10 నుంచి 16 వరకు అసెంబ్లీ నియోజకవర్గాల్లో సమావేశాలు ఉంటాయి. వడ్డీ లేని రుణాల నగదును చెక్కుల రూపంలో అందిస్తాం. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సాయంపై ప్రజలకు వివరించాలని భట్టి విక్రమార్క తెలిపారు.

## శ్రీకృష్ణనగర్ బస్తీలో మురుగునీరు పారకం

(మొదటి పేజీ తరువాయి)

ఊహించారా అని అన్నారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని శ్రీకృష్ణనగర్ బస్తీలో శనివారం కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పర్యటించారు. స్థానిక కమ్యూనిటీ- హాల్ సీ బ్లాక్‌లో ఇళ్ల ముందు పెద్ద ఎత్తున మురుగునీరు పారుతుం డటంతో తీవ్ర అసహనానికి గురయ్యారు. గత కొన్ని రోజులుగా ఇదే పరిస్థితి కొనసాగుతోందని స్థానికులు కిషన్‌రెడ్డి ఎదుట వాపోయారు. అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని ఫిర్యాదు చేశారు. తీవ్ర ఆగ్రహం చెందిన ఆయన.. జీహెచ్ఎంసీ కమిషనర్‌తో ఫోన్లో మాట్లాడారు. వెంటనే మురుగు సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. 'మీ ఇంటి ముందు ఇలా మురు గు ఉంటే ఒక్క నిమిషమైనా ఉండగలరా?' అని తీవ్రంగా మందలించారు.

## చిన్నారులపై లైంగిక దాడి కేసుల్లో కఠిన శిక్షలు

(మొదటి పేజీ తరువాయి)

నేరాలను నియంత్రించడమే కాకుండా బాల బాధితులకు చట్టపరమైన అన్ని రకాల రక్షణ కల్పించాల్సి ఉంది. లైంగిక వేధింపుల నుంచి అన్ని రకాలుగా రక్షణ కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. మా ప్రభుత్వం పిల్లలు, మహిళల రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుంది. బాలికల సంరక్షణ కోసం తెలంగాణ భరోసా ప్రాజెక్టును తీసుకొచ్చిందన్నారు. అనుసంధానంగా 29 కేంద్రాలు పనిచేస్తున్నాయి. ఈ కేంద్రాల ద్వారా పోలీసు సహాయమే కాకుండా న్యాయ పరమైన సహాయం, వైద్య సహాయం, కౌన్సెలింగ్ వంటి సేవలను అందిస్తున్నాయి. హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న భరోసా కేంద్రం ద్వారా చైల్డ్ ఫ్రెండ్లీ కోర్టులను ప్రారంభించిన మొదటి రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది. కేసులను వేగవంతంగా పరిష్కరించడమే కాకుండా పిల్లలకు సంపూర్ణ రక్షణ, వారిలో విశ్వాసం, అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవడం ఈ కేంద్రాల లక్ష్యం అని వివరించారు. పోక్సో చట్టం, జ్యువెనైల్ చట్టాలు మన ప్రగతిశీల సాధనాలుగా పనిచేస్తున్నాయి. అయితే ఆచరణలో కొన్ని సమస్యలు ఎదురవుతున్నాయి. ఆ చట్టాలు బాధితులకు ఎలాంటి హాని కలిగించకుండా, వారి భవిష్యత్తుకు రక్షణగా సంపూర్ణ సహాయకారిగా ఉండాలి. సోషల్ మీడియా ద్వారా పిల్లలపై జరిగే దురాగతాలు, దుర్వినియోగం చేస్తున్న వారి పట్ల ఎలాంటి కరుణ చూపకుండా దోషుల విషయంలో కఠినంగా వ్యవహరించాలి. ఇందుకు అవసరమైన చర్యలు తీసుకోవడానికి తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉంది. న్యాయం కేవలం కోర్టుల్లోనే కాకుండా ప్రతి దశలోనూ రక్షణ ఉండాలి. పోలీస్ స్టేషన్, బాలల సంక్షేమ కేంద్రాలతో అన్ని ప్రక్రియల ద్వారా పిల్లలకు న్యాయం దక్కాలి. రక్షణ కల్పించాలని సిఎం అన్నారు. గౌరవ న్యాయమూర్తులు, పోలీసు అధికారులు బాలల సంక్షేమ కమిటీ-లు, ఇతర అభివృద్ధి భాగస్వామ్య సభ్యులందరికీ... విజ్ఞప్తి చేస్తున్నాను. ఇలాంటి విషయాల్లో అందరం కలిసికట్టు-గా ముందుకు సాగుదాం. న్యాయమంటే కేవలం శిక్షలు విధించడం వరకే కాదు. బాధితుల జీవితానికి భరోసా కల్పించాలి. వారికి అవసరమైన రక్షణ, సమాజంలో తగిన గౌరవం కల్పించేలా చర్యలు తీసుకుని వారి బాల్యాన్ని తిరిగి పొందేలా చర్యలు ఉండాలని అన్నారు.

## ఎన్‌డిఎకు జాతి ప్రయోజనాలే ముఖ్యం

(మొదటి పేజీ తరువాయి)

బలహీనంగా మారిన దేశాన్ని బలమైన, అభివృద్ధి చెందిన దేశంగా మార్చేందుకు ప్రధాని నరేంద్ర మోదీ కృషి చేస్తున్నారన్ని తెలిపారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీపై గోయల్ తీవ్ర విమర్శలు చేశారు. కాంగ్రెస్ హయాంలో ఆ పార్టీ నేతలు జాతీయ ప్రయోజనాలకు వ్యతిరేకమైన ఇతర దేశాలతో ఒప్పందాలు చేసుకున్నారని వ్యాఖ్యానించారు. భారత్‌కు ప్రపంచంలోని ఏ దేశంతో అయినా పోటీ- పడగలిగే సామర్థం ఉందని తాము విశ్వాసిస్తున్నామన్నారు. ప్రజల ప్రయోజనాలకు అనుగుణంగా ఉంటే మాత్రమే ఏ దేశంతో అయినా వాణిజ్య ఒప్పందాలు చేసుకోవడానికి భారత్ సంసిద్ధతను వ్యక్తం చేస్తుందని గోయల్ అన్నారు. అలా కానీ పక్షంలో ఎట్టిపరిస్థితుల్లోనే ప్రపంచ దేశాలతో వాణిజ్య సంబంధాలను ఏర్పరుచుకోమని స్పష్టం చేశారు. మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత భారత్.. మారిషస్, యునైటె-డ్ అరబ్ ఎమిరేట్స్, ఆస్ట్రేలియా, స్విట్జర్లాండ్, నార్వే, యూకే వంటి దేశాలతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు చేసుకుందని గోయల్ వెల్లడించారు. ప్రస్తుతం ఈయూ దేశాల కూటమి, అమెరికా, ఒమన్, పెరూ, చిలీ సహా ఇతర అభివృద్ధి చెందిన దేశాలతోనూ వాణిజ్య సంబంధాలు కొనసాగిస్తోందని అన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ భారత్‌పై 26 శాతం సుంకాలు విధిస్తానని ప్రకటించిన విషయం తెలిసిందే. యూఎస్ పరస్పర సుంకాల సస్పెన్షన్ జులై 9న ముగియనున్నందున, ఆ గడువుకు ముందే చర్చలు పూర్తి చేయాలని ఇరుదేశాలు భావిస్తున్నాయి. గడువు ఆధారంగా కీలకమైన వాణిజ్య ఒప్పందాలను ఖరారు చేసుకునేందుకు దేశం ఎప్పుడూ తొందరపడదని అన్నారు. రెండు వర్గాలకు లాభదాయకంగా ఉంటేనే అంగీకరిస్తుందన్నారు. అమెరికాతో కుదుర్చుకోనున్న ఒప్పందంలో భాగంగా భారత్ కొన్ని కీలక రంగాల్లో సుంకాల నుంచి అగ్రరాజ్యాన్ని సడలింపు కోరుతోంది. ఇందులో టెక్స్‌టైల్స్, రత్నాలు, ఆభరణాలు, దుస్తులు, ఎలాస్టిక్స్, రసాయనాలు, రొయ్యలు, నూనె గింజలు, ద్రాక్ష, అరటిపండ్లు వంటివి ఉన్నాయి. మరోవైపు అమెరికా కొన్ని పారిశ్రామిక వస్తువులు, ఆటోమొబైల్స్ (ముఖ్యంగా ఎలక్ట్రిక్ వాహనాలు), వైన్స్, పెట్రో కెమికల్ ఉత్పత్తులు, పాడి ఉత్పత్తులు రంగాల్లో సుంకాల సడలింపు కోరుతోంది. అయితే ఈ సడలింపులను ఆమోదిస్తే, మన దేశంలో రైతుల ప్రయోజనాలు దెబ్బతింటాయనే ఆందోళన ఉంది. ఇది రాజకీయంగా సున్నిత అంశమైనందున, వ్యవసాయ ఉత్పత్తులపై సుంకం మినహాయింపులకు భారత్ ససేమిరా అంటోంది. వాణిజ్య చర్చల నిమిత్తం ఇటీవల అమెరికా వెళ్లిన భారత బృందం తిరిగి వచ్చింది. దీంతో అమెరికా-భారత్ మధ్య ఈనెల 9లోగా మధ్యంతర వాణిజ్య ఒప్పందం కుదిరే అవకాశం ఉన్నట్లు- తెలుస్తోంది.

## అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన రామచంద్రరావు

(మొదటి పేజీ తరువాయి)

బీజేపీలోనే సాధ్యమని.. ఇందుకు తన ఎన్నికే నిదర్శనమన్నారు. రాష్ట్రంలో బీజేపీ బలోపేతానికి స్పష్టమైన కార్యచరణతో ముందుకెళ్తామని చెప్పారు. రాష్ట్రంలో బీజేపీకి ఒక అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరుతామన్నారు. మోసపూరిత హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. కాంగ్రెస్ చేసిన రైతు రుణమాఫీ పూర్తి స్థాయిలో జరగలేదని ఆరోపించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేదని తెలిసి ఇష్టమొచ్చినట్లు హామీలు ఎందుకు ఇచ్చారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతులు ఉసురు తగులుతుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల కోసమే రైతు భరోసా ఇచ్చారని ఆరోపించారు. రాష్ట్రంలో యూరియా కొరతపై దుష్ప్రచారం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. ఈ అంశంలో రాష్ట్ర ప్రభుత్వం రైతులను తప్పుదోవ పట్టిస్తుందని మండిపడ్డారు. కేంద్రం ఇచ్చిన యూరియాను రాష్ట్ర పాలకులు తినేశారా అని ఆరోపించారు. మోడీ, బీజేపీని తిట్టడమే కాంగ్రెస్ సామాజిన న్యాయ సభ ఉద్దేశమా అని ప్రశ్నించారు. కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, ఎంపీ డీకే అరుణ, పలువురు సీనియర్ నేతలు పాల్గొన్నారు. అంతకుముందు తన నివాసం నుంచి ర్యాలీగా వచ్చిన రామచందర్‌రావు ఉస్మానియా వర్సిటీలోని సరస్వతీ దేవాలయంలో, చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ బీజేపీ విధానాలు నచ్చనివారు పార్టీని వీడినా నష్టం లేదంటూ వ్యాఖ్యానించారు. బీజేపీ విధానాలు, నిర్ణయాలు నచ్చక ఎవరు పార్టీని వీడినా నష్టం లేదని రామచంద్రరావు అన్నారు. పార్టీని నమ్ముకున్నవారిని బీజేపీ ఎప్పుడూ మోసం చేయదని, అందుకు తానే ఉదాహరణ అని చెప్పారు. పార్టీ అభివృద్ధికి పని చేసిన వారందరికీ అవకాశాలు వస్తాయన్నారు. కాంగ్రెస్ పార్టీ దోపిడీకి తెలంగాణ అక్షయ పాత్రగా మారిందని బిజెపి తెలంగాణ అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు ఆరోపించారు. కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు కాంగ్రెస్ పార్టీ దోపిడీకి అక్షయపాత్రలుగా మారాయని వ్యాఖ్యానించారు. ఏడాదిన్నర కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఒక్క హామీని కూడా సమర్థంగా అమలు చేయలేకపోందని, ప్రజలకు ఏం సమాధానం చెబుతుందని ఆయన నిలదీశారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సభ సందర్భంగా రామచంద్రరావు స్పందిస్తూ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణలో 6 గ్యారంటీ-లు, 13 హామీలు అంటూ భారీగా హడావుడి చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు ఏ హామీని పూర్తిస్థాయిలో అమలు చేయలేకపోయిందని అన్నారు. కులగణన పేరిట బీసీలకు అన్యాయం చేసి, ముస్లింలను బీసీ కోటాలో చేర్చడమే కాంగ్రెస్ సామాజిక న్యాయమా అని ఆయన ప్రశ్నించారు. తెలంగాణ ప్రజలు మళ్లీ మోసపోరని అన్నారు. కాంగ్రెస్ పార్టీ 70 ఏళ్ల పాలనలో వెనుకబడిన వర్గాల వారిని ఎన్నడూ ప్రధానమంత్రి గాని ముఖ్యమంత్రిగా చేయలేద ని విమర్శించారు.

## వ్యవసాయంపై ఎక్కడ చర్చ పెట్టినా సిద్ధమే...

- సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఈనెల 8న సిద్ధంగా ఉంటా
- ఎవరు రైతులకు మేలు చేశారో...చేయలేదో తేలుస్తాం
- ఈ చర్చకు కేసిఆర్ అవసరం లేదు...నేను చాలు
- మీడియా సమావేశంలో రేవంత్‌కు కెటిఆర్ సవాల్



**హైదరాబాద్,జులై 5(జర్నలిస్ట్ వార్త):** వ్యవసాయంపై ఎక్కడ చర్చ పెట్టినా రావడానికి సిద్ధమని బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పార్టీ నేతలతో కలిసి ఆయన మాట్లాడారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఈనెల 8న సిద్ధంగా ఉంటానని, సీఎం రేవంత్‌రెడ్డి చర్చకు రావాలన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పాలనపై కేటీఆర్ ధ్వజమెత్తారు. రైతుల బాగుపై కాంగ్రెస్ పార్టీ నేతల మాటలు.. దయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ఉందని ఎద్దేవా చేశారు. ఇందిరమ్మ రాజ్యం అంటే ఎరువులు, విత్తనాల కోసం రైతులు క్యూలైన్లలో చెప్పులు పెట్టడమేనా అని ప్రశ్నించారు. కొత్త రాష్ట్రాన్ని కేంద్రం ఇబ్బందులు పెట్టినా కేసీఆర్ నిలబడ్డారని గుర్తు చేశారు. తెలంగాణను కోటి ఎకరాల మాగాణిగా మార్చిన ఘనత కేసీఆర్‌దేనని అన్నారు. నీటికి పల్లం ఎలా తెలుసో తెలంగాణ కు నీరు ఎవరు తీసుకు వచ్చారో అందరికి తెలుసు.. తెలంగాణ లో ఏ రైతును, ఎద్దును అడిగినా వ్యవసాయం పండుగ ఎవరు చేశారో చెప్తారు.. సీఎం నిన్న రంకెలు వేశాడు.. ఆయన సభ పెట్టాడంటే బూతులతోనే మాట్లాడతాడు.. మా పార్టీ తరుపున మీ సవాలు స్వీకరిస్తున్నాం.. ఎక్కడ చర్చ పెట్టినా వస్తాం.. మీకు కేసీఆర్ అవసరం లేదు.. మేము చాలు.. 72 గంటలు ఇస్తున్నాం.. మీరు ప్రిపేర్ అయి రండి.. సీఎంకు బేసిన్ లు తెలియదు బెండకాయలు తెలియదు.. సమైక్య రాష్ట్రంలో నీళ్లు ఇవ్వలేదు కాబట్టే తెలంగాణ ఉద్యమం పుట్టింది..సీఎం రేవంత్ రెడ్డి హయాంలో నీళ్లు ఆంధ్రకు, నిధులు ఢిల్లీకి, నియామకాలు ఆయన అనునాయులకు వచ్చాయని అంటూ విమర్శలు గుప్పించారు. ఇందిరమ్మ రాజ్యం గొప్పతనం తెలియాలి అంటే బట్టలు విప్పి కొడతాం అన్నారు.. బనకచర్ల ద్వారా మీ గురువు చంద్రబాబు తీసుకెళ్తుంటే మీ తీరు తెలంగాణ సమాజం చూస్తూనే ఉంది. బురద జల్లి తప్పించుకునే అలవాటు సీఎం కి ఉంది.. 8 వ తారీఖు 11 గంటలకు సోమజిగూడా ప్రెస్ క్లబ్ కు మేము వస్తాము.. మీరు రండి మీడియా ముందే చర్చిద్దాం.. కేసీఆర్ ప్రభుత్వం నాట్లు వచ్చినప్పుడు రైతు బంధు ఇచ్చేది... ఓట్లు వచ్చేముందు రైతు భరోసా ఇస్తుంది కాంగ్రెస్.. ఇప్పటి వరకు రైతులకు ఎకరానికి 19 వేలు ఎగ్గొట్టారు. అన్నదాతకు సున్నం పెట్టింది కాంగ్రెస్ ప్రభుత్వం.. మందికి పుట్టిన బిడ్డలు నా బిడ్డలు అనడానికి సిగ్గు లేదా.. మేము ఇచ్చిన ఉద్యోగాలు మీరు ఇచ్చినట్లు- చెప్పుకుంటున్నారు.. అశోక్ నగర్ లో చర్చకు వస్తావా.. ఈ మూడు రోజులు మీకు టైం ఇస్తున్నాం.. అప్పటివరకు మీరు చెప్పకుంటే.. 8వ తేదీన మేము సోమజిగూడా ప్రెస్‌క్లబ్ లో సిద్ధం గా ఉంటాం.. మీలాగా మందబలంతో కాకుండా 10,15 మందితో వస్తాం.. ఈయన ఇచ్చే డబ్బులతో ఢిల్లీ టకీ టకీ అని మోగుతున్నాయి.. కాంగ్రెస్ ఎమ్మెల్యే చెప్పినట్లు- చంద్రబాబు కోవర్ట్ రేవంత్ రెడ్డినే.. ఆ ఎమ్మెల్యే చాలా కరెక్టు గా చెప్పాడు.. అలా చెప్పిన ఎమ్మెల్యేను అభినందిస్తున్నాను అని కేటీఆర్ తెలిపారు.

# స్టాంప్ సవరణ చట్టం కోసం కసరత్తు

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో ఈ బిల్లును తీసుకువచ్చేలా కార్యాచరణ రూపొందిస్తున్నామని వెల్లడించారు. ఈ సవరణ బిల్లుపై శనివారం నాడు డాక్టర్ బి. ఆర్.అంబేద్కర్ సచివాలయంలో ముఖ్యమంత్రి కార్యాలయ ముఖ్య కార్యదర్శి వి.శేషాద్రి, రెవెన్యూ శాఖ కార్యదర్శి డి. ఎస్.లోకేష్ కుమార్, న్యాయ వ్యవహారాల కార్యదర్శి రెండ్ల తిరుపతి, స్టాంప్స్, రిజిస్ట్రేషన్ ప్రత్యేక కార్యదర్శి రాజీవ్ గాంధీ హనుమంతు, ముఖ్యమంత్రి కార్యాలయ ఒఎస్డి వేముల శ్రీనివాస్ తదితరులతో సమావేశం నిర్వహించారు. భారతీయ స్టాంపు చట్టం 1899 ప్రకారం, తెలంగాణ పరిధిలో నాలుగు సెక్షన్లను మరియు 26 ఆర్టికల్స్ ను సవరించుట కొరకు 2021 సంవత్సరంలో శాసనసభలో సవరణ బిల్లును ఆమోదించి కేంద్రప్రభుత్వం ఆమోదం కొరకు పంపడం జరిగిందని అయితే ఈ బిల్లుపై కేంద్రం వ్యక్తం చేసిన అభ్యంతరాలకు సమాధానం ఇచ్చినప్పటికీ 2023 జనవరిలో భారత ప్రభుత్వం ఈ సవరణ బిల్లును రాష్ట్ర ప్రభుత్వానికి తిరిగి పంపించడం జరిగిందని ఈ సందర్భంగా అధికారులు మంత్రి దృష్టికి తీసుకవచ్చారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 2021లో ప్రవేశపెట్టిన సవరణ బిల్లును



ఉపసంహరించుకొని ప్రస్తుత కాలానికి అనుగుణంగా 2025 సవరణ బిల్లును తీసుకురావాలని నిర్ణ యించినట్లు- వెల్లడించారు. సామాన్య ప్రజలను దృష్టిలో పెట్టుకుని, నిబంధనలు కట్టుదిట్టమైన రూపంలోకి తీసుకురావడం కొత్త ఒప్పందాలకు చట్టబద్ధత కల్పించడం లక్ష్యంగా బిల్లును రూపొందించాలని అలాగే పాత చట్టంలో లేనివాటిని కొత్త చట్టం పరిధిలోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. వచ్చే శాసనసభ సమావేశాల్లో ఈ సవరణ బిల్లును ప్రవేశపెట్టాలని సూచించారు. సామాన్య మధ్యతరగతి ప్రజానీకంపై ఎలాంటి భారం పడకుండా ప్రస్తుత మార్కెట్ విలువలకు అనుగుణంగా భూముల ధరలను సవరించాలని ఇందుకు అవసరమైన ప్రతిపాదనలను సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ఎలాంటి విమర్శలకు తావులేకుండా శాస్త్రీయ పద్ధతిలో భూముల ధరల సవరణ జరగాలన్నారు. ఏఏ ప్రాంతాల్లో ఎక్కువ వ్యత్యాసం ఉంది అక్కడ హేతబద్ధంగా ఎంత శాతం పెంచేందుకు అవకాశం ఉంది తదితర అంశాలపై లోతైన అధ్యయనం చేయాలని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం మహిళా భ్యదయం కోసం ఎన్నో చర్యలు చేపడు తోందని దీనిలో భాగంగా మహిళలకు స్టాంప్ డ్యూటీ- తగ్గించాలన్న ఆలోచన చేస్తున్నామని అలాగే కొత్త, పాత అపార్ట్‌మెంట్ లకు స్టాంప్ డ్యూటీ- ఒకే విధంగా ఉందని పాత అపార్ట్ మెంట్‌లకు రిజిస్ట్రేషన్ తేదీలను పరిగణనలోకి తీసుకొని స్టాంప్ డ్యూటీ- తగ్గించాలన్న ఆలోచన చేస్తున్నామని ఈ రెండు అంశాలపై గౌరవ ముఖ్యమంత్రితో చర్చించి విధివిధానాలపై తుది నిర్ణయం తీసుకుంటామన్నారు.

# పకడ్బందీ ఏర్పాట్ల చెయ్యాలి

## - జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్,



**మహబూబాబాద్/జులై 5(జర్నలిస్ట్ వార్త):** ఉప ముఖ్య మంత్రి,మంత్రుల పర్యటన ఏర్పాట్లపై పకడ్బందీ ఏర్పాట్ల చెయ్యాలని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. కలెక్టరేట్ ఎన్ఐసి సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, రెవెన్యూ డివిజనల్ అధికారులతో శనివారం జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 8వ తేదీ, మంగళవారం రోజు మహబూబాబాద్ మండలం సొమ్లతండా, కేసముద్రం మండలాలలో వివిధ అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు వస్తున్న నేపథ్యంలో జిల్లా యంత్రాంగం అందుకు సంబంధించి పకడ్బందీ ఏర్పాట్లను నిర్వహించాలని ఆయన సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రోటోకాల్ ప్రకారం పక్కాగా కార్యక్రమ ఏర్పాట్లు చేయాలని, అతిధులు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా భారికేడ్లు నిర్మించాలని, సభా ప్రాంగణంలో త్రాగునీరు సౌకర్యం, వైద్య శిబిరాలు, ఏర్పాటుచేసి, సానీటేషన్ చేయాలని, ట్రాఫిక్ అంతరాయం లేకుండా, పార్కింగ్ ఏర్పాట్లపై చర్యలు తీసుకోవాలని,సంబంధిత విభాగాలు జిల్లా యంత్రాంగం సమన్వయంతో కలిసి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉప ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో జడ్పీ సీఈవో పురుషోత్తం, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, తొర్రూరు, మహబూబాబాద్, రెవిన్యూ డివిజనల్ అధికారులు గణేష్, కృష్ణవేణి, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి, ఈఈ లు విద్యాసాగర్, భీమ్లా నాయక్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్, డిపిఓ హరిప్రసాద్, అన్ని విభాగాల జిల్లా అధికారులు కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, సూపరింటెండెంట్ మదన్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు నిత్యావసరాలు అందజేత



**రాయపర్తి/జులై5(జర్నలిస్ట్ వార్త):**మండలంలోని గన్నారం గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు బరిగేల నాగరాజు తల్లి లక్ష్మి,ఈరెల్లి బాబు కుమారుడు ఇటీవల అనారోగ్యాలతో మరణించగా శనివారం బాధిత కుటుంబాలను ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఛైర్మెన్ బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి 50 కేజీల బియ్యం నిత్యావసరాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు ఉళ్లేంగాల సుధాకర్,తాజా మాజీ సర్పంచ్ కుక్కల భాస్కర్, రాయపర్తి పిఎసిఎస్ వైస్ చైర్మన్ వెంకటాచారి,బెల్లి పెద్దాపురం,రాజీడీ గజేందర్ రెడ్డి, సాంబ శివ, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో బీ ఆర్ ఎస్ జెండా ఎగురవేస్తం




**పర్వతగిరి/జూలై5(జర్నలిస్ట్ వార్త):**స్థానిక ఎన్నికల్లో మండలంలోని ఆయా గ్రామాల్లో బీ ఆర్ ఎస్ పార్టీ జెండా ఎగురవేస్తామని ఎర్రబెల్లి ఉషా దయాకర్ రావు అన్నారు. శనివారం మండలకేంద్రంలో వారి నివాసంలో పార్టీ ముఖ్య నాయకులతో భేటీ అయ్యారు. ఆయా గ్రామాల్లో మెజారిటీ స్థానాలను దక్కించుకునేలా ఇప్పటినుంచే సన్నద్ధం కావాలని శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రబెల్లి రాజేశ్వరరావు, మనోజ్ గౌడ్, చింతపట్ల సోమేశ్వర్ రావు, పంతులు నాయక్, మాడుగుల రాజు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో స్వచ్ఛ సర్వేక్షన్ బృందం పర్యటన



**రాయపర్తి/జులై5(జర్నలిస్ట్ వార్త):** మండలంలోని కాట్రపల్లి, ఊకల్, రాగన్నగూడెం గ్రామాలలో స్వచ్ఛ సర్వేక్షన్ 2025 లో భాగంగా శనివారం కేంద్ర ప్రభుత్వం చే ఏర్పాటు చేయబడిన నోడల్ ఏజెన్సీ ప్రతినిధులు యాకలక్ష్మి, ఉమా పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామాలలోని అంగన్వాడి,ప్రభుత్వ పాఠశాలలు,గ్రామపంచాయతీ కార్యాలయాలు,వ్యక్తిగత నివాస గృహాలను పరిశీలించారు.అట్టి నివేదికను ఆన్లైన్లో కేంద్ర ప్రభుత్వానికి సమర్పించనున్నారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి కిషన్, మండల పంచాయతీ అధికారి కూచన ప్రకాష్,పంచాయతీ స్వచ్ఛభారత్ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు,కార్యదర్శు లు మహేందర్, రాజేందర్, శ్రీనివాస్ అంబేద్కర్, రాజు, సుమలత,తిరుపతి,పూర్ణచందర్,సోమరాజు అంగన్వాడి కార్యకర్తలు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మొహరం వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



**రాయపర్తి/జులై5(జర్నలిస్ట్ వార్త):** మండలంలోని కాట్రపల్లి గ్రామంలో మొహరం వేడుకల్లో శనివారం టీపీసీసీ మాజి కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షుడు ఈదుల కంటి రవీందర్ రెడ్డి పాల్గొని 10,000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముస్లిం సోదరులందరికీ మొహరం పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.గ్రామస్తులతో కలిసి మొహరం పండుగ వేడుకల్లో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నామని, అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మందపూరి మహేందర్,ఐరెడ్డి ఎల్లా రెడ్డి మహమ్మద్ జలీల్, గంషావాలి,మేర యాకయ్య,వెంకన్న,కాసిం, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తో ఆవు మృతి





**బయ్యారం/జులై5(జర్నలిస్ట్ వార్త):**మండలంలోని శోక్లా తండ గ్రామంలో విద్యుత్ షాక్ తో బానోత్ అశోక్ రైతు శనివారం మృతి చెందింది.గ్రామస్తులు వివరాల ప్రకారం తమ పాడి ఆవులను రోజు మాదిరిగా బయటకు మేతకు తీసుకువెళ్లగా విద్యుత్ వైర్లు కిందపడి ఉండడంతో అది గమనించని పశువులు వాటిని తగలడంతో కరెంటు షాక్ కు మృత్యువాత పడినట్లు తెలిపారు. దీనిపై ఏఇ సుమన్ వివరణ కోరగా గత రెండు రోజుల నుండి ఆ గ్రామం లోవ్యవసాయ మోటార్ల విద్యుత్ లైన్ పనులను విద్యుత్ సిబ్బంది పనులు చేస్తూ ఉన్నారని ,గాలి దుమారంతో వైర్లు ఒకదానితో ఒకటి కలిసి విద్యుత్తు షాక్ వచ్చినట్లు తెలిపారు.

# సరసమైన ధరలకు సూపర్ మార్కెట్

## మహాలక్ష్మి సూపర్ మార్కెట్ ను ప్రారంభించిన మాజీ జడ్పిటిసి గౌని ఐలయ్య





**బయ్యారం/జులై5(జర్నలిస్ట్ వార్త):**సరసమైన ధరలకు, నిత్యావసర సరుకులు శీ మహాలక్ష్మి సూపర్ మార్కెట్ బయ్యారం గాంధీ సెంటర్ లో శనివారం ప్రారంభించారు .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ,మాజీ జెడ్పీ టీసి గౌని ఐలయ్య పాల్గొని ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ నిత్యం, నిత్యావసర సరుకులు మనిషి జీవితంలో ఎంతో అవసరం అని, వాటిని సరసమైన ధరలకు అమ్మకాలు చేసి ప్రజలకు,చేరువగా,ఉండి మంచి సేవలు కొనసాగించి ధిన ధినాభివృద్ధి సాధించాలని షాపు యజమాని పర్ణె సందీప్, మౌనిక దంపతులను కోరుతూ ఆశీర్వదించారు .ఈ కార్యక్రమంలో చంద్రారెడ్డి,మధు, వేము యాకూబ్ రెడ్డి, నరేందర్ , నర్సిరెడ్డి, బ్రహ్మ చారి,తదితరులు పాల్గొన్నారు.

# సెక్రెటరీస్ ఫెడరేషన్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ గా మోతిలాల్



**మహబూబాబాద్/జులై5(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ పంచాయతీ సెక్రెటరీస్ ఫెడరేషన్ మహబూబాబాద్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ గా మోతిలాల్ ఎన్నికైనట్లు బయ్యారం మండలం సెక్రెటరీ ల సంఘం నాయకులు శ్రీధర్ ఒక ప్రకటనలో శనివారం తెలిపారు.ఈ సందర్భంగా బయ్యారం మండలం వెంకటాపురం కార్యదర్శి మాలోథ్ మోతీలాల్ బాధ్యతలు నిర్వహిస్తున్న ట్లు తెలిపారు.సమస్యల సాధనకు మరింత కృషి చేయాలని కోరారు.నియామకం పట్ల, వారికి పంచాయతీ కార్యదర్శుల అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు.

## యాదవ్ జిల్లా సహాయ కార్యదర్శిగా

# నల్లబెట్ట చిన్న రాజు



**ఐనవోలు/జులై5(జర్నలిస్ట్ వార్త):** హనుమకొండ జిల్లా గొర్రెల మేకల పెంపకార్ల సంఘం మూడవ మహాసభ కార్యక్రమంలో నూతన కమిటీ రాష్ట్ర కార్యదర్శి ఉడుత రవీందర్ ఆధ్వర్యంలో శనివారం ఐనవోలు మండలానికి చెందిన నల్లబెట్ట చిన్న రాజు యాదవ్ జిల్లా సహాయ కార్యదర్శిగా ఎన్నుకోవడం జరిగింది వారు ఈ సందర్భంగా సంఘం నాయకులకు కృతజ్ఞతలు తెలియజేసి వారు ఈ పదవికి అన్ని విధానంగా సంఘానికి తనవంతుగా సేవలు అందిస్తానని తెలిపారు

# ఇంటింటి సర్వే పకడ్బందీగా చేయాలి

## అర్హత గల ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయాలి - తహసిల్దార్ మహ్మద్ అబిద్ అలీ.






**చెన్నారావుపేట/జులై5(జర్నలిస్ట్ వార్త):** ఓటర్ల జాబితా సవరణపై చెన్నారావుపేట మండలంలోని వివిధ పోలింగ్ బూత్ అధికారులకు, సూపర్వైజర్లకు మండల కేంద్రంలోని రైతు వేదికలో శనివారం శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా చెన్నారావుపేట మండల తహసిల్దార్ మహమ్మద్ అబీద్ అలీ , శిక్షకులుగా నర్సంపేట అసెంబ్లీ లెవెల్ మాస్టర్ ట్రైనర్ లు పిన్నింటి బాలాజీ రావు, గూడూరి కిరణ్ వ్యవహరించారు.ఈ సందర్భంగా తహసిల్దార్ అబీద్ అలీ మాట్లాడుతూ ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమంలో ఇంటింటికి సర్వే చేసి 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కును పొందే విధంగా బిఎల్వోలు తమ విధిని నిర్వహించాలని కోరారు. దేశవ్యాప్తంగా భారత ఎన్నికల కమిషన్ ఆధ్వర్యంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ నిర్వహించనున్నారని, ఓటర్ల జాబితాలో మార్పులు చేర్పులు ఎన్నికల కమిషన్ గైడ్లైన్స్ ప్రకారము చేయాలని సూచించారు. మాస్టర్ ట్రైనర్ జి. కిరణ్ బూత్ లెవెల్ అధికారుల బాధ్యతలు, విధులు, ఎన్నికల కమిషన్ సూచనల గురించి వివరించారు. మాస్టర్ ట్రైనర్ పిన్నింటి బాలాజీ రావు వివిధ రకాల ఫారాలను గురించి రోల్ ప్లే ద్వారా, స్వయంగా బిఎల్వోలు పూరించేలా శిక్షణను ఇచ్చారు. ఢిల్లీకి వెళ్లి ఎలక్షన్ కమిషన్ ద్వారా ప్రత్యేక శిక్షణ పొందిన రాజేష్ తన శిక్షణ అనుభవాలను పంచుకున్నారు. విధినిర్వహణలో బిఎల్వోలు అనుసరించాల్సిన మార్గదర్శకాల గురించి వివరించారు. చెన్నారావుపేట మండలంలోని వివిధ పోలింగ్ స్టేషన్ల పరిధిలోని బూత్ లెవెల్ అధికారులు, సూపర్వైజర్లు ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# డ్రైనేజీ నుండి దుర్వాసన

## చర్యలు తీసుకోవాలని గ్రామస్తుల వేడుకలు



**కల్లూరు/జులై5(జర్నలిస్ట్ వార్త):** మున్సిపాలిటీ పరిధిలో ఖాన్ ఖాన్ పేట వార్డ్ నందు గత కొన్ని రోజులు నుంచి లెట్రిన్ బావి నుంచి డైరెక్ట్‌గా పి. వి.సి పైపులు ద్వారా డ్రైనేజీలోకి కలుపుతున్న ఇంటి యాజిమాని.గత వర్షాలకు నివాస గృహాల సముదాయాల నందు దుర్గంధం వెదజల్లాడం తో చుట్టు పక్కల స్థానికులు పరిశీలించగా ఒక వ్యక్తి కి సంబందించిన గృహము నుంచి డ్రైనేజీలోకి పివిసి పైపులు గమనించిన స్థానికులు ఇదే మన అడుగగా నాకు రాజకీయ అండ ఉన్నది నేను ఏమైనా చేస్తాను నేను వారి దగ్గరికి వెళ్తా వీరి దగ్గరికి వెళ్తా అని నిర్లక్ష్యంపు సమాధానంతో అడిగిన వారిని బెదిరిస్తూ నేనొక ఎంప్లాయ్ ని నన్ను ఎవరు ఏమీ చేయలేరు.
మీ సంగతి చూస్తా మీ అంతు చూస్తా అని స్థానికులను బెదిరిస్తూ నేను ఇంతే చేస్తా అని నా మీద ఎవరైనా కంప్లైంట్ ఇస్తే వారి సంగతి చూస్తా అని దౌర్జన్యంగా మాట్లాడుతూ స్థానికులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.అసలే వర్షాకాలం సీజన్ వ్యాధులు వ్యాపిస్తున్న సమయంలో తన స్వార్థం కోసం తన స్వలాభం కోసం సెప్టిక్ ట్యాంక్ నిండితే దాని తోడించడానికి ఖర్చు అవుతుందనే దురుద్దేశంతో చుట్టుపక్కల ప్రజలకు ఎలాంటి రోగాలు వస్తే నాకేంటి నాకు డబ్బులు మిగలాలి అనే స్వార్థముతో లెట్రిన్ ను డైరెక్ట్ గా డ్రైనేజీలోకి గుట్టు చప్పుడు కాకుండా కొన్ని రోజులు గా పంపిస్తున్న ఎవరికి అనుమానం రాకుండా గోప్యంగా ఉంచుతున్నాడు చుట్టుపక్కల వారు పలుమార్లు పలు విధాలుగా తెలియజేయగా ఎవరిని లెక్కచేయకుండా మొండి వైఖరితో ప్రజల ప్రాణాలతో ఆడుకుంటున్న వ్యక్తి పై తగు చర్యలు తీసుకోని అట్టి సమస్య ని పరిస్కారం చూపాలని స్థానికులు వేడుకున్నారు.
పంచాయతీ అధికారుల వివరణ కోరగా
కల్లూరు పంచాయతీ అధికారులకు చరవాణి ద్వారా వివరణ కోరగా మా సిబ్బందిని పంపించి పూర్తి వివరాలు తెలుసుకున్న తర్వాత ప్రజలకు హాని కలగకుండా చూస్తామని తెలిపారు. నిబంధనలకు వ్యతిరేకంగా చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు.

## వెంకటేశ్వర్లుకు చిత్రపటానికి పూలమాల వేసిన జక్కంపూడి చంద్రశేఖర్

**తల్లాడ/జూలై5(జర్నలిస్ట్ వార్త):** తల్లాడ మండలం బిల్లుపాడు గ్రామంలో- నార పోగు వెంకటేశ్వర్లు ఇటీవల మరణించగా శనివారం వారి చిత్రపటానికి పూలువేసి నివాళులర్పించి, కుమారులు నారపోగు ప్రభాకర్ నారపోగు యాకోబు, కుటుంబ సభ్యులకుప్రగాఢ సానుభూతిని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్కంపూడి చంద్రశేఖర్, ఈ కార్యక్రమంలో అల్లి బాబు, నార పోగు, ప్రభాకర్ నారపోగు రమేష్ బాబు నారా పోగు ప్రసాద్ బాబు , జక్కంపూడి అభిమానులు ఉన్నారు.



## సెయింట్ మేరీ పాఠశాలలో మాక్ పోలింగ్





**రాయపర్తి/జులై5(జర్నలిస్ట్ వార్త):**మండలంలోని కాట్రపల్లి గ్రామంలోని సెయింట్ మేరీ పాఠశాలలో శనివారం మాక్ పోలింగ్ నిర్వహించడం జరిగిందనీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శిబ్ పాల్ తెలిపారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు కెప్టెన్,వైస్ కెప్టెన్,సెక్రటరీ లుగా నిలబడ్డారు.మిగతా విద్యార్థులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.కెప్టెన్ గా గిరిక రుత్విక,వైస్ కెప్టెన్ గా రహమాన్,సెక్రటరీ గా ముఖేష్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ శిబ్ పాల్ మాట్లాడుతూ మాక్ పోలింగ్ ద్వారా విద్యార్థులకు ఓటు హక్కును ఎలా వినియోగించుకోవాలో తెలుస్తుందని అన్నారు.మాక్ పోలింగ్ తో నాయకత్వ లక్షణాలు పెరుగుతాయని తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నికైన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం అభినందించారు.ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి,రమేష్, రవీనారాజ్,సుధాకర్, సోమన్న,ప్రవీణ్, హరిబాబు, ప్రసాద్, దుర్గ ప్రసాద్, రమేష్, మోతీలాల్, సుధాకర్, సరిత,రజిత,సుజాత, సరస్వతి,శైజల,ఆశ్విత, రవళి, సంధ్యారాణి, రిజ్వన తదితరులు పాల్గొన్నారు.

## మొహర్రం త్యాగానికి, స్ఫూర్తికి ప్రతీక

### - మాజీ ఎంపీ నామ

**ఖమ్మం బ్యూరో/జూలై5(జర్నలిస్ట్ వార్త):** మొహర్రం త్యాగానికి, స్ఫూర్తికి ప్రతీక అని బిఆర్ఎస్ మాజీ లోక్ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు.శనివారం వారు మాట్లాడుతూ విశ్వాసం, న్యాయం కోసం మహ్మద్ ప్రవక్త మనవడు హజ్రత్ ఇమామ్ హుస్సేన్ చేసిన బలిదానాన్ని గుర్తు చేసుకోవడమే మొహర్రం ప్రత్యేకత అని స్పష్టం చేశారు. మానవజాతిలో త్యాగం, శాంతి, న్యాయం వంటి ఆదర్శాలు మనలో ఎప్పటికీ స్ఫూర్తి నింపుతాయని తెలిపారు. మంచితనం, ధర్మబద్ధత, సేవా మార్గాన్ని గుర్తు చేసుకునే సందర్భమే మొహర్రం అని అభిప్రాయపడ్డారు. ఇమామ్ హుస్సేన్ లాంటి మహోన్నత వ్యక్తుల త్యాగాల నుంచి నేటి తరాలు నేర్చుకోవలసినవి ఎంతో ఉన్నాయని నామ పేర్కొన్నారు. ఈ రోజు త్యాగాన్ని మాత్రమే కాక, ఆ త్యాగం వెనుక ఉన్న విలువలను గుర్తు చేసుకుంటేనే నిజమైన అర్థం దక్కుతుందని అభిప్రాయపడ్డారు.



## దొడ్డి కొమరయ్య ఆశయాలను కొనసాగించాలి.



**ధర్మసాగర్/జులై5(జర్నలిస్ట్ వార్త):**దొడ్డి కొమరయ్య వర్ధంతి వేడుకలను ధర్మసాగర్ లో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద దొడ్డి కొమరయ్య వర్ధంతి వేడుకలను యాదవ సంఘ సభ్యులు శనివారం సాయంత్రం గంటే సాంబరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలమాలవేసి, కొవ్వొత్తులను వెలిగించి నివాళి అర్పించారు. గంటే సాంబరాజు మాట్లాడుతూ.. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో తొలి అమరుడైన దొడ్డి కొమరయ్యకు ప్రతి ఒక్కరు ఘనంగా నివాళి అర్పించాలని తెలిపారు. జల్-జంగిల్-జమిన్ అనే నినాదాన్ని పిలుపునిచ్చి సమాజంలో ఆదివాసీలు, దోపిడీ, పీడిత ప్రజలలో చైతన్యం నింపి అప్పుడున్న రజాకార్లు, పెత్తందారులు, భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడి అమరుడైన వ్యక్తి దొడ్డి కొమరయ్య అని అలాంటి వ్యక్తికి నివాళి అర్పించడం మన కర్తవ్యం అని తెలిపారు. గొల్ల కురుమలు దొడ్డి కొమరయ్యను ఆదర్శంగా తీసుకొని అన్ని రంగాల్లో ముందుండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గంటే సమ్మయ్య, సదయ్య,లింగన్న,రాజు, శ్రీను, శ్రీకాంత్, సుమన్, బెల్లంప్రేమ్, అనిల్ కుమార్ , కొన్నె సాంబరాజు, కట్ల వెంకటేష్,నన్నె బోయినలక్ష్మణ్,నరేష్,అనిల్,కుమార్, తూముల రంజిత్, అఖిల్,మానుక సదయ్య, రొండి రాజశేఖర్,గంటే కిరణ్ ,ఆవుల మధు, కుమారు, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ సహకార వేడుకలు

**ధర్మసాగర్/జులై5(జర్నలిస్ట్ వార్త):** హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలో ఉన్న గ్రామీణ సహకార బ్యాంక్ సిబ్బంది అంతర్జాతీయ సహకార వేడుకలు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంల అసిస్టెంట్ మేనేజర్ సుష్మ రెడ్డీ , క్యాషియర్ శైలజ రెడ్డీ సూపర్ వైజర్ జమ్ముల శ్రీనివాస్ రెడ్డీ, మేసింబర్ విశాల్ సెక్యూరిటీ సుధాకర్ మరియు పిఎసిఎస్ పాలకవర్గ సభ్యులు వైస్ చైర్మన్ యధా కుమారస్వామి పిఏ పీ ఎస్ పాలకవర్గం సభ్యులు బొడ్డు లెనిన్ పోలుమారి విజయ, మడికంటి రాజయ్య, జంగా వీరయ్య, మరియు పిఏసిఎస్ సెక్రటరీ పింగిలి రాజిరెడ్డి సిబ్బంది ఆవుల కుమారస్వామి, బొడ్డు ప్రభుదేవ్, కలకోటి మురళీకృష్ణ, పోలుమారి ప్రవీణ్ కుమార్, మామిడాల రాజేందర్ వివేక్ తదితరులు పాల్గొన్నారు.




## నిరక్షరాస్యత కలిగిన రైతులకు అవగాహన కల్పించండి.

### నానో యూరియా, నానో డీఏపీని వినియోగించి పంటలు సాగు చేయండి . -ఏవో రాంజీ







**బయ్యారం/జులై5(జర్నలిస్ట్ వార్త):** రైతులు ఆధునిక పద్ధతులలో వ్యవసాయం చేసి లాభాలు పొందాలని అధిక పెట్టుబడులు పెట్టి నష్టపోకుండా వ్యవసాయ అధికారుల సలహా సూచనల మేరకు తమ పంటలు సాగు చేసుకోవాలని బయ్యారం మండల వ్యవసాయ అధికారి రాంజీ శనివారం తెలిపారు ఈ సందర్భంగా మండలంలో ఏజెన్సీ గ్రామాలు రామచంద్రాపురం సాంబా తండా మిర్యాలపెంట లోని ఫెర్టిలైజర్ షాపులలో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించి ఎరువులు విత్తనాలు షాపులలో పలు రికార్డులను పరిశీలించి పలు సూచనలు చేశారు. రైతులకు ఎక్కువ సాగు సాగు భూమి కలిగి ఉండి ఉన్నవారికి ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన పెంచాలని విచ్చలవిడిగా పురుగుమందులు,ఎరువులు వాడకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు తేజస్వి , తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సమస్యల మీద బిజెపి దృష్టి

**కొత్తూరు/జూలై 5(జర్నలి%ర్% వార్త):** సత్తుపల్లి మండలంలో కొత్తూరు గ్రామంలో భుత్ నెంబరు 210, సత్తుపల్లి మండల అధ్యక్షులు సాలి శివ కృష్ణ ఆధ్వర్యంలో శనివారం బూత్ అధ్యక్షుల ఎస్ కే రహమతుల్లా అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించగా.మండల అధ్యక్షులు శివకృష్ణ మాట్లాడుతూ మోడీ 11 ఏళ్ల పరిపాలన లో గ్రామ స్థాయి లో జరిగే అన్ని గ్రామభివృధి పనులకు వచ్చే నిధుల గురించి వివరించి రాబోవు కాలం లో గ్రామ స్థాయి లో బీజేపీ పార్టీ నీ బలపరచి గెలిపంచాలన్నారు. ఎంపీటీసీ, జడ్పిటిసి, సర్పంచ్ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సరే పార్టీ నాయకులు సిద్ధంగా ఉండాలన్నారు. అందరి సహకారంతో తో మన గ్రామం లో పార్టీ నీ గెలిపించాలన్నారు. అనంతరం , జిల్లా కార్యదర్శి సుదర్శన్ మిశ్రా మాట్లాడుతూ స్థానిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో మండల వ్యాప్తంగా అన్ని బూత్ లలో భూత్ అధ్యక్షులు ఆధ్వర్యంలో పార్టీ బలోపేతం చేస్తూ స్థానిక సమస్యల పై దృష్టి పెట్టాలని , రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటినుండి శానిటేషన్ వ్యవస్థ, పారిశుధ్యం కార్యక్రమం పడకేసింది. దీనిపై ఎంపీడీవో అధికారులు విలేజ్ సెక్రటరీలు దీనిపై దృష్టి సారించాలని బిజెపి పార్టీ డిమాండ్ చేస్తుంది. పారిశుధ్యం పై దృష్టి పెట్టీ సమస్య పరిష్కారం దిశగా చూడాలని, ప్రతి బూత్ లలో పరిశుభ్రత డ్రైనేజీ వ్యవస్థ సానిటైజేషన్ పాటించేలా చూడాలని అదేవిధంగా ప్రతి చోటా మొక్కలు నాటాలని తెలిపారు.ఈ కార్యక్రమానికి మండల ప్రధాన కార్యదర్శి వేముల లక్ష్మీనారాయణ, జిల్లా స్టేట్ కౌన్సిల్ సభ్యులు జొన్నలగడ్డ నరేష్, పాలకొల్లు శ్రీను, వసంతరావు, మెరుగు శేషగిరిరావు, సీతమ్మ, లక్ష్మి, మహిళా కార్యకర్తలు, ,ప్రజలు పాల్గొన్నారు





## యూరియా కొరత రైతుల గోస..

### రైతులను రోడ్డుకిడ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం - ఎరువు ల కోసం పాదరక్షల లైన్.

**కొత్తగూడ/జులై5(జర్నలిస్ట్ వార్త):** యూరియా కోసం రైతుల యాతన కాంగ్రెస్ ప్రభుత్వానికి కనిపిస్తలేదా అని బిఆర్ ఎస్ మండల అధికార ప్రతినిధి బానోత్ నెహ్రు నాయక్ శనివారం ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమైక్యాంధ్ర పాలన కంటే దారుణంగా స్వరాష్ట్రంలో కాంగ్రెస్ పాలన తలపిస్తుందని అన్నారు. సరిగ్గా 2014 ముందు రైతులు ఎరువుల కోసం చెప్పులు లైన్లో పెట్టిన దుస్థితి, ఎండ వాన అనే తేడా లేకుండా రైతు తన పొలం పని వదులుకొని లైన్లో ఉంటే గాని రెండు బస్తాలు ఇచ్చేవారు. అలాంటి రోజులు మండలం లోని పోగుళ్ళ పల్లి సొసైటీ చూడాల్సి వచ్చిందని అన్నారు. కనీసం రైతులకు ఎరువులు అందించలేని పరిస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని ఆయన మండి పడ్డారు.రైతులను ధగ చేయడమే కాంగ్రెస్ పార్టీ ఎజెండాన అని ప్రశ్నించారు.కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో రైతులకు ఎటువంటి ఇబ్బందులకు గురించేయకుండా ఎరువులు అందించాలని కోరారు.





## నంబాల కేశవరావును అమిత్ షా అన్యాయంగా చంపారు.

### ప్రజలంతా కమ్యూనిస్టులు బ్రతకాలని కోరుకున్నారు.

### -సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు





**మహబూబాబాద్/జులై5 (జర్నలిస్ట్ వార్త )** కమ్యూనిస్టులు లేకుండా చేయాలని అడాల్ఫ్ హిట్లర్ వల్లే కాదు.అప్రాల్ అమిత్ షా నువ్వు కమ్యూనిజాన్ని లేకుండా చేయగలవా అని శనివారంమహబూబాబాద్ లోఅన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిపిఐ పెద్దన్న పాత్ర పోషిస్తుంది, 1951 వరకు మేము సాయుధపోరాటం చేసాం..., పరిస్థితులను బట్టి ఆయుధాలను జమ్మిచెట్టు మీద పెట్టాం.తీసే అవసరం రాకూడదనే కోరుకుంటున్నాం. మావోయిస్టులు కూడా ఆ..దిశగా ఆలోచన చేయండి అని కోరుతున్నామని అన్నారు అధికారం ఉన్న లేకున్నా కమ్యూనిస్టులు ప్రజలకోసం పోరాడతారని అన్నారు.తప్పు చేస్తుంటే చూస్తూ ఊరుకోం..., పాలకులను ప్రశ్నిస్తూనే ఉంటామని అన్నారు

**మావోయిస్టు అంటే మనవాడే.**

సిపిఎం మనవాడే, సిపిఐ(యంయల్) మనవాడే ఎర్రజెండా పట్టుకున్న ప్రతివాడు మనవాడే. కమ్యూనిస్ట్ లను పురిటిలోనే చంపాలని చూసిన కంసుని లాంటి బూర్జువాలు, పెత్తందార్లు, కార్పోరేట్ శక్తులు ఎందరో కాలగర్భంలో కలిసిపోయారు. కమ్యూనిజం సజీవం.. శాశ్వతం. అని అన్నారు ఖమ్మం లో డిసెంబర్-26న వంద సంవత్సరాల వేడుకను లక్షలాదిమందితో నిర్వహించబోతున్నామని తెలిపారు

# సీఎం సహాయనిధి ద్వారా పేద ప్రజల జీవితాల్లో వెలుగులు

- అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలవడమే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ లక్ష్యం..
- దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నాం..
- రేగొండ, చిట్యాల, భూపాలపల్లిలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే జీఎస్సార్..
- భావితరాల భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి..
- రేగొండ పీఏసీఎస్, చిట్యాల డీసీసీబీ కార్యాలయ ఆవరణాల్లో మొక్కలను నాటి, నీరు పోసిన ఎమ్మెల్యే..





**భూపాలపల్లి/చిట్యాల/5/జులై జర్నలిస్ట్ వార్త**
సీఎం సహాయనిధి ద్వారా పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతుందని భూపాలపల్లి ఎమ్మెల్యే సత్యనారాయణ రావు అన్నారు. శనివారం భూపాలపల్లి నియోజకవర్గంలోని రేగొండలోని రైతు వేదిక, చిట్యాలలోని ఎమ్మెల్యే మినీ క్యాంప్ కార్యాలయం, భూపాలపల్లిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాల్లో రేగొండ, కొత్తపల్లిగోరి, చిట్యాల, టేకుమట్ల, మొగుళ్ళపల్లి, గణపురం, భూపాలపల్లి మండలాల్లోని వివిధ గ్రామాలతో పాటు భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 30 వార్డుల్లోని మొత్తం 191 మంది సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు రూ.61,10,500/- విలువైన చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఆయా సభల్లో ఎమ్మెల్యే కార్యక్రమాన్నుద్దేశించి మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలవడమే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ లక్ష్యమన్నారు. పేద ప్రజలను ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే అన్నారు. సీఎం సహాయనిధి ద్వారా పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతుందన్నారు. మానవతాదృక్పథంతో సీఎం రేవంత్ రెడ్డి దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ ఆర్థిక సహాయాన్ని మంజూరు చేస్తున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు. ప్రైవేటు, కార్పోరేట్ ఆసుపత్రుల్లో ఖరీదైన వైద్య చికిత్స చేసుకోలేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్న ఎన్నో కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఆసరగా నిలుస్తుందన్నారు. బాధితులకు అవసరమైన సమయంలో సీఎం రిలీఫ్ ఫండ్ ను తప్పక సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమాలల్లో ఎమ్మెల్యే వెంట పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు, మండల కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, ప్రజలు ఉన్నారు.

**రేగొండ పీఏసీఎస్ కార్యాలయ ప్రాంగణంలో మొక్కలను నాటిన ఎమ్మెల్యే జీఎస్సార్**

భావితరాల భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలను నాటాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సూచించారు. నియోజకవర్గ పర్యటనలో భాగంగా రేగొండ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం(పీఏసీఎస్) కార్యాలయ ఆవరణలో చైర్మన్ నడిపెల్లి విజ్జన్ రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వన మహోత్సవంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాల్గొని, మొక్కను నాటి, నీరు పోశారు. అనంతరం ఎమ్మెల్యే



మాట్లాడుతూ విరివిరిగా మొక్కలు నాటడం వల్ల స్వచ్ఛమైన ఆక్సిజన్ అందుతుందన్నారు. అంతేకాకుండా, విరివిగా వర్షాలు పడి పంటలు కూడా పుష్కలంగా పండుతాయన్నారు. మొక్కలు నాటడమే కాకుండా వాటి పరిరక్షణ కూడా ప్రతి ఒక్కరూ తీసుకోవాలన్నారు.

**చిట్యాల డీసీసీబీ బ్యాంకు ఆవరణలో మొక్కలను నాటిన ఎమ్మెల్యే జీఎస్సార్**

చిట్యాల మండల కేంద్రంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం అనంతరం మండల కేంద్రంలోని నవాబుపేట రోడ్డులో ఉన్న డీసీసీబీ బ్యాంకు ఆవరణలో ఎమ్మెల్యే మొక్కలను నాటారు. అనంతరం నీరు పోశారు. పర్యావరణ పరిరక్షణకు అందరూ తమ వంతుగా మొక్కలను ఎమ్మెల్యే కోరారు. అనంతరం బ్యాంకు మేనేజర్, ఇతర సిబ్బంది ఎమ్మెల్యేకు మేనేజర్ ఛాంబర్ లో శాలువా కప్పి సన్మానం చేశారు.

# మహారాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామం

**ఒకేవేదికను పంచుకున్న ఠాక్రే సోదరులు**
**దాదాపు 20 ఏళ్ల తరవాత ఒక్కటైన వేళ**
**ఇక కలిసే సాగుతామని ఇద్దరూ ప్రకటన**

**ముంబై,జూలై5(జర్నలిస్ట్ వార్త):**
మహారాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. థాక్రే సోదరులు ఉద్ధవ్ థాక్రే, రాజ్ థాక్రే మళ్లీ కలిశారు. దాదాపు 20 ఏళ్ల తర్వాత ఒకే వేదిక పంచుకున్నారు. ఇకపై ఇద్దరం కలిసే ఉంటామని ఈ సందర్భంగా సోదరులు స్పష్టం చేశారు. దాదాపు 20 ఏళ్ల తర్వాత విడిపోయిన అన్నదమ్ములు ఉద్ధవ్ ఠాక్రే, రాజ్ ఠాక్రే శనివారంనాడు ఒకే వేదకను పంచుకోవడం మహారాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామంగా మారింది. కుటుంబ సమేతంగా ఈ ఇరువురు నేతలు పాల్గొన్నారు. తమను ఒకచోట చేర్చడం ఎవరికీ సాధ్యం కాలేదని, బాల్ ఠాక్రే సైతం చేయలేకపోయిన పనిని మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ రాష్ట్రానికి వ్యతిరేకంగా నిర్ణయం తీసుకోవడం ద్వారా చేశారని రాజ్ ఠాక్రే ఈ సందర్భంగా వ్యాఖ్యానించడం ఆసక్తిగా మారింది.



త్రిభాషా విధానం అమలుకు సంబంధించిన ఉత్తర్వులను మహారాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే ఉపసంహరించు కున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఇవాళ ముంబైలో 'వాయిస్ ఆఫ్ మరాఠీ' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శివసేన చీఫ్ ఉద్ధవ్ థాక్రే, మహారాష్ట్ర నవ నిర్మాణ సేన చీఫ్ రాజ్ థాక్రే ఇద్దరూ కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇద్దరూ ఆప్యాయంగా మాట్లాడుకున్నారు. 2005లో విడిపోయిన ఈ ఇద్దరు అన్నదమ్ములు 20 ఏళ్ల తర్వాత ఇప్పుడు మళ్లీ కలుసుకోవడం మహా రాజకీయాల్లో ఆసక్తికరంగా మారింది. అన్నదమ్ముల కలయికపై ఇరు పార్టీల కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ వల్లే తాము కలిశామని రాజ్ థాక్రే వ్యాఖ్యానించారు. సీఎం రాష్ట్రానికి వ్యతిరేకంగా తీసుకున్న నిర్ణయమే తమని కలిపిందన్నారు. అనుకోకుండానే ఒకే వేదికపై చేర్చారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై థాక్రే సోదరులు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం ఇకపై తామిద్దరం ఒక్కటిగా ఉంటామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. కాగా, అన్నదమ్ములిద్దరూ చివరి సారిగా 2005లో ఒకేవేదికపై కనిపించారు. ఆ తర్వాత శివసేనలో గొడవల కారణంగా రాజ్ థాక్రే పార్టీ వీడారు. 2006 మార్చి 9వ తేదీన సొంతంగా మహారాష్ట్ర నవ నిర్మాణ సేనను స్థాపించారు. కాగా, రాజ్ వ్యాఖ్యలపై దేవేంద్ర ఫడ్నవిస్ తొలిసారి స్పందించారు. ఠాక్రే కజిన్లను కలిపానంటూ తనకు క్రెడిట్ ఇవ్వడంపై ఫడ్నవిస్ థాంక్స్ చెప్పారు.

# ఆదాయ సమానత్వంలో భారత్ సత్తా... ప్రపంచంలోనే 4వ స్థానం!

**జూలై5(జర్నలిస్ట్ వార్త):**
ఆదాయ సమానత్వం విషయంలో భారతదేశం ప్రపంచంలోనే ఒక ఆదర్శవంతమైన దేశంగా నిలుస్తోంది. ప్రపంచ బ్యాంకు విడుదల చేసిన తాజా గణాంకాల ప్రకారం, ఆదాయ పంపిణీలో అసమానతలను కొలిచే 'గిని సూచీ'లో భారత్ అద్భుతమైన ప్రగతి సాధించి, ప్రపంచంలోనే 4వ స్థానంలో నిలిచింది. స్లోవాక్ రిపబ్లిక్, స్లోవేనియా, బెలారస్ మాత్రమే భారత్ కంటే ముందున్నాయి. అమెరికా, చైనాతో పాటు జీ7, జీ20 కూటమిలోని అన్ని అగ్ర దేశాలను భారత్ వెనక్కి నెట్టడం విశేషం.ప్రపంచ బ్యాంకు నివేదిక ప్రకారం, భారత్ 'గిని సూచీ' స్కోరు 25.5గా నమోదైంది. ఇదే సమయంలో చైనా (35.7), అమెరికా (41.8) వంటి దేశాలు భారత్ కంటే చాలా వెనుకబడి ఉన్నాయి. 2011లో 28.8గా ఉన్న 'గిని' స్కోరు ఇప్పుడు గణనీయంగా మెరుగుపడటం, దేశ ఆర్థిక




ప్రగతి ఫలాలు ప్రజలందరికీ సమానంగా అందుతున్నాయనడానికి నిదర్శనమని సాంఘిక సంక్షేమ శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది. ఈ ఘనత వెనుక దేశంలో పేదరికాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న స్థిరమైన విధానాలే ప్రధాన కారణమని ప్రపంచ బ్యాంకు తన నివేదికలో స్పష్టం చేసింది. 2011 నుంచి 2023 మధ్య కాలంలో దేశంలో సుమారు 17.1 కోట్ల మంది తీవ్ర పేదరికం నుంచి బయటపడ్డారని తెలిపింది. ఇదే సమయంలో, రోజుకు 2.15 డాలర్ల ఆదాయాన్ని ప్రామాణికంగా తీసుకుంటే, దేశంలో పేదరికపు రేటు 16.2 శాతం నుంచి కేవలం 2.3 శాతానికి పడిపోయింది. ప్రధాన మంత్రి జన్ ధన్ యోజన ద్వారా 55 కోట్లకు పైగా బ్యాంకు ఖాతాలు తెరవడం, ఆధార్ ద్వారా 142 కోట్ల మందికి ప్రత్యక్ష నగదు బదిలీ (డీబీటీ) సేవలు అందించడం వంటి కార్యక్రమాలు ఈ మార్పునకు దోహదపడ్డాయి. డీబీటీ ద్వారా మార్చి 2023 నాటికి రూ.3.48 లక్షల కోట్లు ఆదా అయినట్లు నివేదిక వెల్లడించింది. వీటితో పాటు, ఆయుష్మాన్ భారత్ కింద 41 కోట్ల మందికి ఆరోగ్య రక్షణ, పీఎం గరీబ్ కల్యాణ్ అన్న యోజన ద్వారా 80 కోట్ల మందికి ఆహార భద్రత కల్పించడం వంటి పథకాలు కూడా ఆదాయ సమానత్వాన్ని పెంచడంలో కీలక పాత్ర పోషించాయి.

# బిజెపి కొత్త అధ్యక్షునీ సారధ్యంలో తెలంగాణలో అధికారంలోకి రావడం ఖాయం.

**నంబూరి రామలింగేశ్వరరావు -ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్**



**సత్తుపల్లి/జూలై5(జర్నలిస్ట్ వార్త):**
బిజెపి కొత్త అధ్యక్షునీ సారధ్యంలో తెలంగాణలో అధికారంలోకి రావడం ఖాయమని ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు అన్నారు. శనివారం వారు మాట్లాడుతూ విద్యావంతుడు, సీనియర్ అడ్వకేట్ విద్యాభ్యాసం నుంచి ఆర్ఎస్ఎస్ భావజాలంతో పెరిగి బిజెపి పార్టీలో కిందిస్థాయి నుంచి ఎదిగి నేడు రాష్ట్ర అధ్యక్ష పదవి సాధించిన రామచంద్ర రావు కి సత్తుపల్లి నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ తరపున సత్తుపల్లి నియోజకవర్గ ప్రజల తరపున శు భాకాంక్షలు తెలిపారు. దేశం మొత్తం ప్రధాని మోడీ పాలనలో సంక్షేమ పథకాల అమలుతో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారు, అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో కూడా ఎన్నికలు ఎప్పుడు వచ్చినా భారతీయ జనతా పార్టీకి ఓటు వేయడానికి ప్రజల సిద్ధంగా ఉన్నారు. బిజెపి అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన రామచంద్ర రావు నాయకత్వాన పార్టీ ఇంకా అభివృద్ధి చెంది రామచంద్ర రావు సారధ్యంలో తెలంగాణలో అధికారం చేపట్టడం ఖాయమని ధీమా వ్యక్తిత్వం చేశారు. సత్తుపల్లి నియోజకవర్గ వేంసూరు మండలం వెంకటాపురం అల్లుడైనటువంటి రామచంద్ర రావు కి సత్తుపల్లి నియోజకవర్గంలో సత్తుపల్లి ప్రజలతో అవినాభావ సంబంధం ఉంది. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గ కన్వీనర్ వీరంరాజు, మాజీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మట్టా ప్రసాద్, వేంసూరు మండల అధ్యక్షులు గొర్ల ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సమ్మెలో గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొనాలి






**తల్లాడ/జులై 5(జర్నలిస్ట్ వార్త):** కేంద్ర,రాష్ట్ర కార్మిక సంఘాల స్వతంత్ర ఫెడరేషన్, అసోసియేషన్ల జాయింట్ ప్లాట్ఫారం ఆఫ్ ట్రేడ్ యూనియన్ పిలుపుమేరకు 2025 జూలై 9న దేశవ్యాప్త సమ్మెలో గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొనుటకు. ఎండిఓ సురేష్ బాబుకు, గ్రామపంచాయతీ ఈవో కృష్ణారావుకు సమ్మె నోటీసులు అందించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులతోపాటు గ్రామపంచాయతీ సిబ్బంది, సంఘసాని హరి, బానోత్ శంకర్, భానోత్ నరేష్, కంటే వెంకటేశ్వర్లు, గుండ్ల రామకృష్ణ, పగిడిపల్లి రామకృష్ణ, ప్రసన్న కుమార్, వెంకటేశ్వర్లు ( రోబో), మహంకాళి కృష్ణ, మహంకాళి ధనమ్మ, సునీత, సుజాత,జ్యోతి,శిరీష తదితరులు అందరూ కలిసి గ్రామ పంచాయతీ ఈవో కృష్ణారావుకు, ఎండిఓ సురేష్ బాబు కు సమ్మె నోటీసులు అందించారు.

# విశ్వశాంతికి మూడేళ్లుగా బాసర ట్రిపుల్ ఐటీ లో స్థానం

**తాజాగా అర్షియాకు స్థానం**






**సత్తుపల్లి/జూలై5(జర్నలిస్ట్ వార్త):** స్థానిక విశ్వశాంతి విద్యాలయం విద్యార్థులు గత 3 సంవత్సరాలుగా చదువుల తల్లి సరస్వతి దేవి నెలకొన్న బాసర ట్రిపుల్ ఐటిలో సీట్లు సాధించడం ద్వారా హ్యాట్రిక్ చేశారు. తాజాగా.. శుక్రవారం రాత్రి తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన ట్రిపుల్ ఐటీ ఫలితాలలో విశ్వశాంతి విద్యార్థిని ఎండి. అర్షియా (ఎస్ఎస్సి 569 మార్కులు) బాసర ట్రిపుల్ ఐటీ లో స్థానం సాధించింది. గతవారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించిన ట్రిపుల్ ఐటీ ఫలితాలలో సైతం హర్షియకు స్థానం లభించడం విశేషం. ఈ సందర్భంగా శనివారం అర్షియాను విశ్వశాంతి ఉపాధ్యాయులు అభినందించారు. బాసర ట్రిపుల్ ఐటీ లో గత సంవత్సరం బిందు హాసిని (10/10 GPA) , అంతకు ముందు సంవత్సరం సాదియా( 10/10 జీపీఏ) సీట్లు సాధించారు. బాసర ట్రిపుల్ ఐటీ లో సత్తుపల్లి మండలం నుండి కేవలం విశ్వశాంతి విద్యార్థులు మాత్రమే గత మూడేళ్లుగా సీట్లు సాధిస్తున్నారు.

# భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర నూతన అధ్యక్షుని కలిసిన బిజెపి నాయకులు



**ధర్మసాగర్/జూలై5(జర్నలిస్ట్ వార్త):** భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర నూతన అధ్యక్షుని గా ఎన్నికైన నారపరాజు రామచందర్ ను బిజెపి నాయకులు హైదరాబాదులో శనివారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు భారతీయ జనతాపార్టీ రాష్ట్ర కార్యాలయం లో మర్యాదపూర్వకంగా కలిసిన బిజెపి జనగామ జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్ గారి అధ్వర్యంలో దర్మసాగర్ మండల అధ్యక్షులు బైరాపాక కుమార్ మండల ప్రదానాకార్యదర్శి లు బచ్చు శివ ప్రసాద్ రెడ్డి సందిప్ లు పెరుమాండ్ల అమరెందర్ రెడ్డి ఉన్నారు. ఈ సందర్భంగా ధర్మసాగర్ మండలం బిజెపి అధ్యక్షులు మాట్లాడుతూ రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం వస్తుందని నరేంద్ర మోడీ నాయకత్ తన పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అన్ని కూడా జరుగుతుందని అన్నారు, బిజెపి కార్యకర్తలు రాష్ట్రంలో బిజెపిని అతిగాలలో తీసుకెళ్లడం కోసం విచ్చేయాలని పిలిపించారు.